



## ఈత కెళ్ళి ఇద్దరు చిన్నారుల మృతి

పెళ్ళకూరు, జూన్ 7 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కలవకూరు వద్ద ఉన్న చెక్ డ్యామ్‌లో సరదాగా ఈత కోసమని వెళ్లి పచ్చల నందిని(9) పచ్చల లిఖిత (14) ఇద్దరూ చిన్నారులు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీకాళహస్తి మండలం బహుదూర్ పేటకు చెందిన కుటుంబం వేసవి సెలవులు ముగియనుండడంతో పిల్లలతో సరదాగా గడుపుదామని కుటుంబంతో సహా ఆటోలో కలవకూరు వద్ద ఉన్న చెక్ డాం వద్దకు చేరుకుని అక్కడ పిల్లలతో సరదాగా ఈత కొడుతూ ఉండగా ఉన్నట్టుండి ఇద్దరు పిల్లలు నీళ్లలో మునిగిపోయారు. దీని గమనించిన గ్రామస్తులు వారిని ఒడ్డికి చేర్చి అక్కడి నుంచి శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే స్పందించిన వైద్యులు అప్పటికే పిల్లలు మరణించినట్లు చెప్పడంతో కుటుంబం దుఃఖసాగరంలో మునిగిపోయింది.

తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త





## ట్రాక్టర్ ఢీకొని ముగ్గురికి గాయాలు

### -ఒకరి పరిస్థితి విషమం

చౌడేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొని ముగ్గురు గాయాలపాలు కాగా వారిలో ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిన సంఘటన శనివారం రాత్రి చౌడేపల్లిలో చోటు చేసుకొంది. క్షతగాత్రులు కథనం మేరకు... చౌడేపల్లి-పలమనేరు ప్రధాన రహదారిలో శెట్టిపేటకు కూత వేటు దూరంలో అటుగా వెళుతున్న రెండు టూవీర్లను గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో తోటకురప్పల్లికి చెందిన నాగభూషణాచారి(65), ఆయన భార్య పుష్పావతి(52), పెద్దపంజాని మండలం గౌదమాకులపల్లికి చెందిన రెడ్డిబాలు(42)లకు గాయాలయ్యాయి. వీరిలో రెడ్డిబాలు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బంధువులు పుంగనూరుకు తరలించారు. కాగా ఢీకొన్న ట్రాక్టర్ వేగంగా వెళ్ళి పోవడంతో చుట్టుపక్కలవారు గుర్తు పట్టలేక పోయారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్





తొట్టంబేడు/శ్రీకాళహస్తి, జూన్ 7 ప్రభాతవార్త శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగల్ని హిందూ ముస్లింలు కలసి జరుపుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శనివారం ముస్లింల బక్రీద్ పండగ సందర్భంగా పలువురు స్నేహితులు ఈద్‌గాహ్‌ల వద్ద హాజరై శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వాడ వాడల్లో పొట్టేళ్ళను ఖుర్బాని ఇచ్చి మాంసాన్ని పంపిణి చేసారు. పట్టణంలోని రాజీవ్ నగర్‌లో ఉదయం 7గంటలకు అయ్యలనాడు చెరువు ఈద్‌గాహ్‌లో ఉదయం 8గంటలకు ప్రార్థనలు జరిపారు.

ఈదుల్ గుంట ఈద్‌గాహ్‌లో ఉదయం 8గంటలకు అయ్యలనాడు చెరువులో ఉదయం 8.30 గంటలకు బక్రీద్ పండగ సందర్భంగా ఈదుల్ అజహా ప్రార్థనలను భక్తి శ్రద్ధలతో జరిపారు. కాగా ఎవరైతే నమాజులకు ఆలస్యమయ్యారో వారికి మహమ్మదీయ మస్జిద్‌లో ఉదయం 9.30గంటలకు ఏర్పాట్లు చేసారు..

ఇక్కడ విశేష సంఖ్యలో భక్తులు హాజరై అల్లాహ్‌ను తమకు మంచి జరగాలని వేడుకున్నారు. ఉదయం నుంచి ఈద్‌గాహ్‌ల వద్ద ప్రార్థనల సందర్భంగా ఒకరికి కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముసాఫా తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తును పర్యవేక్షించగా మున్సిపాలిటి శానిటేషన్‌ను పర్యవేక్షించారు.

### మైనారిటిల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ప్రణాళికలతో ముందుకు . . .ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తిలోని ఈదుల్ గుంట ఈద్‌గాహ్ వద్ద అలాగే అయ్యల నాడు చెరువు ఈద్‌గాహ్ వద్ద శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. మైనారిటిల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అయితే మైనారిటి ముస్లింలు ఓ కమిటిగా ఏర్పడి తమకు ఏం కావాలో నివేదికలు రూపొందించుకుంటే దశల వారిగా చేపట్టవచ్చునన్నారు. ఈదుగల్ గుంట ఈద్‌గాహ్ వద్ద ఎంఎల్‌ఏకు ముఫ్తి నయిం సాహెబ్ ఇక్కడ అభివృద్ధితో పాటు ఉర్దుపాఠశాలను కోరారు. దానికి స్పందించిన శాసనసభ్య సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎన్నికల ముందు వచ్చానని, తరువాత వచ్చానని, ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఏం చేపట్టామో మీరందరూ చూస్తున్నారన్నారు. ఏర్పాట్లును ఈద్‌గాహ్‌లో జామియామస్జిద్ కమిటి బి.యస్ అక్రమ్‌సాహెబ్, గవర్నమెంట్ ఖాజీ మున్నాసాహెబ్, కమిటి సభ్యులు ఖలీలుల్లా హుసేని, పఠాన్ నూరుల్లా ఖాన్, అంజద్‌బాషా, ఉమర్ తదితరులు పర్యవేక్షించారు. కాగా ఎంఎల్‌ఏతో పాటు రావిళ్ళ మునిరాజానాయుడు షాకీర్ అలి, ఖాదర్‌బాషా, జిలాని, షఫీ, మస్తాన్, అస్మత్, బషీర్, అబ్బుల్ కరిం, సియస్ మస్తాన్, మీర్జా, షఫీ, షాజిద్, ఖాదర్ వలి, కరీం, మీర్జా.ముజీబ్, మీర్జా, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరులో ఈదుల్ ఆజ్‌హా ప్రార్థనలు



పెనుమూరులో ముస్లీం సోదరులు బక్రీద్ సామూహిక ప్రార్థనలు

చిత్తూరు, జూన్ 7 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లాలోని ముస్లీంలు శనివారం ఈద్గాల వద్ద భక్తిశ్రద్ధలతో ఈదుల్ ఆజ్‌హా ప్రార్థనలను నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రం చిత్తూరులో ఉదయం 7.30 గంటలకు ముస్లీంలు గిరంపేట సమీపంలోని ఈద్గా మైదానం చేరుకుని ఈదుల్ ఆజ్‌హా నమాజుకు సిద్ధం అయ్యారు. ఉదయం 8 గంటలకు ఈదుల్ అజ్‌హా నమాజు ప్రారం భించి పూర్తి చేశారు. నమాజు పూర్తయిన అనం తరం ముస్లీం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. గిరింపేట ఈద్గా మైదానంలో శనివారం జరిగిన బక్రీద్ సామూహిక ఈదుల్ ఆజ్‌హా నమాజుకు పెద్ద సంఖ్యలో ముస్లీంలు హాజరయ్యారు. నమాజు పూర్తయిన అనంతరం ఇళ్ళకు చేరు కున్న ముస్లీంలు ఖుర్బానీ ఇచ్చి మాంసంను బంధువర్గాలకు పంచి పెట్టారు.

#### భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

పెనుమూరు, జూన్ 7 ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమూరులో బక్రీద్ పురస్కరించుకుని ముస్లీం సోదరులు శనివారం ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగ పురస్కరించుకుని ప్రత్యేకంగా ఈద్గాకు వెళ్ళి సామూహిక ప్రార్థనలు చేయాల్సి వుండటంతో ముస్లీంలు పెనుమూరు నుండి ఊరేగింపుగా ఈద్గాకు వెళ్ళి ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఈద్గాలో ఒకరికొకరు కరచలనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఇళ్ళకు వెళ్ళిన ముస్లీం లు ఖుర్బానీ చేసి మాంసంను బంధుమిత్రులకు పంచిపెట్టారు. బక్రీద్ ప్రార్థనల్లో ముస్లీం పెద్దలు ఎస్.మహబూబ్‌భాషా, సిరాజ్ భాషా, మున్నా ఖాన్, అల్తాఫ్, షంషేర్, ఆరీఫ్, ఇమ్రాన్, ఆజాద్, గఫూర్ లతోపాటు పెద్దసంఖ్యలోముస్లీంలు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజారోహణం

### ప్రారంభమైన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు





వడమాలపేట, జూన్ 7 ప్రభాతవార్త: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 7.30 నుంచి 8 గంటల మధ్య మిథున లగ్నంలో వైఖానసాగమోక్తంగా ధ్వజారోహణ ఘట్టం జరిగింది. వేదపండితుల మంత్రోచ్ఛా రణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గోవిందనా మస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరి గింది. శనివారం ఉదయం 5.30 నుంచి 6 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వ హించారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. అంతకు ముందు భేరితాడనం, భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడవీధి ఉత్సవం, ఆ స్థానం నిర్వహించారు. మిథున లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి సమ క్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానన శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి నూతన వస్త్రంపై లిఖించి, పూజలు చేసి ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. ఎన్ని దానాలు చేసినా ధ్వజా రోహణ కార్యంలో గరుడారోహణం వీక్షించిన భక్తులు పునీతులు అవుతారని పురాణాలు చెబుతు న్నాయి. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్ర హ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. సమా జ శ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుంది. అనంతరం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనం లతో అభిషేకం చేపట్టారు. ఊంజల్‌సేవ ఘనంగా జరిగింది.

#### న పెద్దశేష వాహన సేవలో శ్రీవారు

బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనసేవ వైభవంగా జరిగింది. సర్వాలంకార భూషితులైన స్వామివారు పెద్దశేష వాహనం అధిరోహించి మాడవీధుల్లో విహరించగా భక్తులు ధూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. టీటీడీ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూప రింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఏవీఎస్‌వో సతీష్ కుమార్, అధికారులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# పల్ప్ ఫ్యాక్టరీలు ససేమిరా!

- టన్నుకు రూ.8 వేలు ఇవ్వడం కష్టమే
- ఆర్డర్లు లేకుండా పల్ప్ ఎలా చేయడం అని ప్రశ్నిస్తున్న ఫ్యాక్టరీల యాజమానులు
- దిక్కుతోచని స్థితిలో తోతాపురి మామిడి రైతులు



ఎచిత్తూరు, జూన్ 7 ప్రభాతవార్త: తోతాపురి మామిడి రైతుకు టన్ను 13 వేల రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ఖరారు చేసినా జిల్లాలో పల్ప్ ఫ్యాక్టరీలు తోతాపురి మామిడిని పల్ప్ చేయడానికి ముందుకు రావడం లేదు. తోతాపురి మామిడి రైతులకు ఒక టన్నుకు ప్రభుత్వం 4 వేలు చెల్లిస్తోందని, ఫ్యాక్టరీలు రైతులకు ఒక టన్ను తోతాపురి మామిడిపై 8 వేల రూపాయలు చెల్లిస్తే చాలని, ఈ మేరకు రైతుకు ఒక టన్ను తోతాపురి మామిడిపై 12 వేల రూపాయలు లభిస్తుందని ప్రభుత్వం గిట్టుబాటు ధరను ప్రకటించింది. అయితే ఫ్యాక్టరీలు ఒక టన్ను తోతాపురి మామిడిపై 8 వేల రూపాయలు సైతం ఇవ్వలేని పరిస్థితుల్లో వున్నామని పేర్కొంటుండటంతో తోతాపురి మామిడి రైతులు ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 47 మామిడి పల్ప్ ఫ్యాక్టరీలు వున్నాయి. ఇందులో ప్రస్తుతం 7 మూతపడి వున్నాయి. అంటే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం 40 మామిడి పల్ప్ పరిశ్రమలు వున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సీజన్‌లో వున్న 40 మామిడి పల్ప్ ఫ్యాక్టరీల్లో ఎన్ని పల్ప్ పరిశ్రమలు తోతాపురి మామిడిని పల్ప్ చేయడానికి సిద్ధం అవుతాయో! ఎన్ని పల్ప్ పరిశ్రమలు పల్ప్ ప్రక్రియ ప్రారంభించకుండా మూసి వేస్తారో! తెలియని పరిస్థితి నెలకొంది. జిల్లాలో తోతాపురి మామిడి పల్ప్ చేయడానికి గంగాధరనెల్లూరు సమీపంలోని జైన్, గుడిపాల మండలంలోని ఫుడ్ ఇన్స్, టిఎఎస్‌ఎ పల్ప్ ఫ్యాక్టరీలు, సత్యవేడు సమీపంలో క్యాటరీకాన్, రేణిగుంట సమీపంలో శ్రీవర్ష పల్ప్ ఫ్యాక్టలు పెద్ద పరిశ్రమలుగా పేరు గాంచాయి. ఈ ఫ్యాక్టరీల్లో మూడు లైన్లు వుండటంతో ఒక రోజుకు 750 టన్నుల తోతాపురి మామిడిని పల్ప్ తయారీకి ఉపయోగిస్తారు. అంటే ఒక లైన్ వుంటే 250 టన్నుల తోతాపురి మామిడి క్రష్ చేయవచ్చును. జిల్లాలోని మిగిలిన పల్ప్ ఫ్యాక్టరీల్లో 2 లేదా ఒక లైను మాత్రమే వుండటంతో ఈ ఫ్యాక్టరీలకు పల్ప్ తయారీ తక్కువగా వుంటుంది. ఒక లైను వున్న ఫ్యాక్టరీలు 250 టన్నుల మామిడిని పల్ప్ చేస్తే 2 లైన్లు వున్న ఫ్యాక్టరీలు 500 టన్నుల మామిడిని పల్ప్ చేస్తాయి. జిల్లాలో పెద్ద పల్ప్ ఫ్యాక్టరీలు మినహాయించి మిగిలిన ఫ్యాక్టరీలు సొంతంగా మామిడి రైతుల నుండి తోతాపురి కాయలు కొనుగోలు చేసి పల్ప్ తయారు చేసే పరిస్థితి ఎప్పుడు వుండదు. ఎవరైనా పల్ప్ కొనుగోలు చేస్తామని ఈ ఫ్యాక్టరీలకు ఆర్డర్ వస్తే ఈ ఫ్యాక్టరీలు ఆర్డర్ తీసుకుని పల్ప్ తయారు చేయడం ప్రారంభిస్తాయి. పల్ప్ ఆర్డర్ ఇచ్చే వారు తోతాపురి మామిడి ధర ఎంత! ఫ్యాక్టరీ నిర్వహణకు అయ్యే ఖర్చులు ఎంత! మిగిలిన ఖర్చులు అంత లెక్కవేసి ఆ ఫ్యాక్టరీకి పల్ప్ ధర చెల్లిస్తారు. అయితే జిల్లాలో తోతాపురి మామిడి ధర టన్నుకు రూ.8 వేలు ఫ్యాక్టరీలు చెల్లించాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో కొనుగోలుదారులు ఇతర ప్రాంతాల్లో తక్కువ ధరలకు పల్ప్ అందుబాటులో వుండటంతో అటువైపు మొగ్గు చేపే అవకాశం వుంది. ఫలితంగా జిల్లాలో ఈ సీజన్‌లో ఎక్కువ ఫ్యాక్టరీలు పల్ప్ ప్రక్రియ నిర్వహించడానికి పెద్దగా ఆసక్తి చూపని పరిస్థితులు నెలకొంది. అయితే జిల్లాలో ఇప్పటికే తోతాపురి రకం మామిడి సైజు వచ్చినప్పటికీ ఇంకా పక్వానికి రాలేదు. దీంతో కొన్ని ఫ్యాక్టరీలు పల్ప్ ప్రక్రియ చేపట్టాలని చూసినా తోతాపురి మామిడి పక్వానికి రాకపోవడంతో పల్ప్ ప్రక్రియను ప్రారంభించలేదని తెలుస్తోంది. మరో రెండు రోజుల్లో తోతాపురి పక్వానికి రావడంతో పాటు కొనుగోలుదారులు సైతం జిల్లాలోని పల్ప్ ఫ్యాక్టరీలకు ఆర్డర్లు ఇచ్చే అవకాశం వుండటంతో ఫ్యాక్టరీలు పల్ప్ చేయడానికి సిద్ధం అవుతున్నాయి. అయితే కొన్ని ఫ్యాక్టరీలు మాత్రం రైతుకు ఒక టన్నుకు 8 వేల రూపాయలు చెల్లించి పల్ప్ చేసే పరిస్థితి లేదని ఈ సారి పల్ప్ ప్రక్రియ చేపట్టకుండా మిన్నకుండిపోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో మళ్ళీ ప్రభుత్వం జోక్యం చేసుకుని జిల్లాలోని ప్రతి పల్ప్ ఫ్యాక్టరీ ఈ సీజన్‌లో నిర్దేశించిన పల్ప్ ప్రక్రియ లక్ష్యాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటే కొంత ఫలితం దక్కవచ్చు.

# గజవాహనంపై గోవిందరాజులు



తిరుపతి, జూన్ 7ప్రభాతవార్త: రాజులకు విజయచిహ్నంగా గజాలపై యుద్ధాలకు వెళతారు...అంతటి శక్తివంతమైన గజాన్ని వాహనంగా చేసుకుని గోవిందరాజస్వామి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. తిరుపతి గోవిందరాజ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు శనివారం రాత్రి గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. కర్పూరహారతులిచ్చి రాత్రి వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. రాజుల పట్టాభిషేకసమయంలో గజాధిష్టితులను చేసి ఊరేగిస్తారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ విఆర్ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, ఏవిఎస్ఓ మోహన్‌రెడ్డి, అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు పాల్గొన్నారు.

#### -ఉదయం హనుమంతవాహనం

వార్షిక బ్రహ్మోత్సవాలలో శనివారం ఉదయం ప్రియదాసభక్తుడైన ఆంజనేయుడిపై గోవిందరాజస్వామి ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు. శనివారం అటు హనుమంతునికి ఇటు స్వామి వారికి ప్రీతికరమైనరోజు. హనుమంతవాహనం జరగడం మంగళకరంగా భక్తులు భావించారు.

## అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలో అలిపిరిలో లగేజీ స్కానింగ్

### -టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపుఈఓ వెంకయ్యచౌదరి



తిరుమల, జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి దర్శనానికి తిరుమలకు వస్తున్న వేలాదిమంది భక్తుల లగేజీల తనిఖీలను మరింత వేగంగా ,అంతర్జాతీయ విమానాశ్రయంలో స్కానింగ్‌చేసే తరహాలో ప్రవేశపెట్టాలని టిటిడి ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. అత్యాధునిక తనిఖీ కేంద్రంగా అలిపిరి టోల్‌ప్లాజ్ సెంటర్‌ను మార్చడం వల్ల మరింత వేగంగా లగేజీలను, భక్తులను తక్కువ సమయంలో తనిఖీ చేయడం, స్కాన్ చేయడం వల్ల సమయం ఆదా అవుతుందన్నారు. శనివారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, జెఈఓ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, సిఇ సత్యనారాయణతో కలసి అలిపిరి తనిఖీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

## త్వరలోనే శ్రీనివాసమంగాపురంలో దివ్యదర్శనం కౌంటర్లు !

### అలిపిరి నుండి శ్రీవారిమెట్టుకు ఉచిత రవాణా :-టిటిడి ఈఓ



తిరుమల, జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి: కాలినడకన శ్రీవారిమెట్టుమార్గంనుండి వచ్చే భక్తుల సౌలభ్యంకోసమే దివ్యదర్శనం టోకెన్లుజారీ కౌంటర్లను అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌కు మార్చామని టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. టోకెన్లు పొందిన భక్తులను అలిపిరి నుండి శ్రీవారిమెట్టువరకు ఉచితరవాణా సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. శనివారం సాయంత్రం ఇఓ శ్యామలరావు, అదనపు ఈఓవెంకయ్యచౌదరి, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, జెఈఓ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, సిఇ సత్యనారాయణ కలసి టోకెన్ల జారీని పరిశీలించారు. ఆర్కియాలజీ విభాగం నుండి అనుమతులు రాగానే ఈ కౌంటర్లను శ్రీనివాసమంగాపురంకు మార్చడం జరుగుతుందన్నారు.

### పామాయిల్, రసాయనాలు కల్తీతోనే

# నకిలీ నెయ్యి సరఫరా!

### బోలేబాబాడెయిరీదే పాపం!!
### -ఈనెల 17 లోపే సూత్రధారులు అరెస్టులు తప్పవా?!




ప్రభాతవార్త-తిరుపతి: తిరుమల లడ్డూల తయారీకి నెయ్యిసరఫరా చేయడంలో కీలకంగా వ్యవహరించిన ఉత్తరాఖండ్ బోలేబాబాడెయిరీ పామాయిల్, రసాయనాలు, ముడిపదార్థాలతో నకిలీనెయ్యి తయారుచేసి సరఫరా చేసిందనే నిర్ధారణకు సిబిఐ సిట్ అధికారులు తేల్చారు. ఆ డెయిరీకి పాలు సేకరణ గానీ, నెయ్యి ఉత్పత్తిచేసే వ్యవస్థలేదని స్పష్టం చేసింది. ఈ కల్తీ వ్యవహారంలో బోలేబాబాడెయిరీ షోమిల్ జైన్ అనుచరుడు కోల్‌కత్తాలో నూనెల పరిశ్రమ నడుపుకుంటున్న పారిశ్రామికవేత్త జ్యోతిష్‌ను సిట్ అధికారులు విచారణ చేయడంతో మరిన్ని కీలక ఆధారాలు వెలుగుచూశాయి. దీంతో ఈ కేసు ఇప్పుడు మరో ప్రధాన మలుపుతిరిగింది. టిటిడికి నకిలీనెయ్యిని ఆ డెయిరీ యాజమాన్యం తమిళనాడులోని ఏఆర్‌డెయిరీ, వైష్ణవీ డెయిరీ నుండి సబ్‌టెండర్లు దక్కించుకుని పూర్తిగా కల్తీచేసిన నెయ్యిని సరఫరాచేయడంలో ప్రధాన పాత్ర పోషించిందనేది సిట్ తేల్చింది. 2019-24మధ్య కాలంలో ఐదేళ్ళలో టిటిడికి అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు దాఖలు చేయాలని ప్రోత్సహించిన సూత్రధారులు ఇప్పుడు తెరపైకి రానున్నారు. అసలు ఆ డెయిరీ కార్యకలాపాలు తనిఖీ చేయకుండానే టిటిడి అధికారులు కాగితాలపైనే ఎలా అనుమతులిచ్చారనేది కీలకం కానుంది. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు అప్పన్న నుండి సేకరించిన సమాచారం కూడా సిట్ అధికారులు పరిశీలిస్తున్నారు. 2022 సంవత్సరంలోనే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన డెయిరీలు మళ్ళీ నెయ్యిసరఫరాచేయడానికి ఎలా ,ఎవరు అంగీకరించారనేది తేలాల్సిఉంది. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు నెయ్యి సరఫరాకు తీసుకున్న నిర్ణయాలు, రివర్స్‌టెండర్లు, సరఫరాచేసిన కాంట్రాక్టర్లు వివరాలతో బాటు చివరకు నకిలీనెయ్యి ఉదంతంపై సమగ్ర దర్యాప్తులో సిట్ పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలతో సహా కోర్టుకు సమర్పించింది. గత నాలుగేళ్ళలో కల్తీ నెయ్యితో లడ్డూప్రసాదాలు తయారీ జరిగినా ఎందుకు కనిపెట్టలేకపోయారనే, కల్తీనెయ్యి పంపినా కీలకమైన మార్కెటింగ్ విభాగం అధికారులుగానీ, విజిలెన్స్‌గానీ కనుక్కోలేకపోవడం, ముందుగానే ఒప్పందం చేసుకున్నారనేది కూడా ఆధారాలు రాబట్టారు.

#### -వాట్సాప్ ఛాటింగే నకిలీనెయ్యిబాగోతం బయటకు:

గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో టిటిడికి బోలేబాబాడెయిరీ సరఫరాచేసిన అసలు నెయ్యికాదని, నెయ్యి కేసులో సిట్ అధికారులు హైకోర్టుకు నివేదించిన రిమాండ్ నివేదిక పేర్కొంది. ముందస్తు పథకం ప్రకారమే ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీ ద్వారా టిటిడికి సరఫరా చేసినట్లు తమ విచారణలో తేలిందనికూడా పేర్కొనడం సంచలనం కలిగించింది. బోలేబాబాడెయిరీ, కోల్‌కత్తా జ్యోతిష్ మధ్య వాట్సాప్ చాటింగ్ వివరాలు సేకరించామన్నారు. అయితే ఈ విచారణను ఈనెల 17కు న్యాయస్థానం వాయిదా వేయడంతో ఆ లోపు అసలు సూత్రధారులను పట్టుకుని అరెస్టుచేసినా ఆశ్చర్యపోవలసిన విషయం లేదనేది టిటిడి వర్గాల్లో సంచలనంగా మారింది.

## మినీ టెంపోకు ఊడిన చక్రాలు.. తప్పిన ప్రమాదం

శాంతిపురం, జూన్ 7 ప్రభాతవార్త



కుప్పం- పలమనేరు జాతీయ రహదారిలో శనివారం కడపల్లి గురుకుల పాఠశాల వద్ద రాగుల లోడ్డుతో వెళ్తున్న ఓ మినీ టెంపోకు చక్రాలు ఊడిపోయాయి. దీంతో డ్రైవర్ వాహనాన్ని చాకచక్యంగా నిలిపేయడంతో ప్రమాదం తప్పింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో వాహనాలు ఆ సమయంలో రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ప్రజలు పేర్కొన్నారు.

## రోడ్డుపైనే మురుగునీరు ప్రవాహం

శాంతిపురం, జూన్ 7 ప్రభాతవార్త



మండలంలోని పంచాయతీ కేంద్రమైన కెనమాకులపల్లి గ్రామంలో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన గల కాలువలో మురుగునీరు నిల్వ చేరడంతో సమస్య ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. కాలువ మురుగునీరు దుర్గంధం వెదజల్లుతోంది. అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరారు.

## రైతుల పక్షపాతి సిఎం చంద్రబాబు

కుప్పంరూరల్, జూన్ 7 ప్రభాతవార్త



రైతుల పక్షపాతి సిఎం చంద్రబాబునాయుడు అని ఐటిడిపి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బాలాజీ, క్లస్టర్ ఇన్‌చార్జ్ మహేంద్ర పేర్కొన్నారు. శనివారం స్థానిక సచివాలయం వద్ద రైతులకు రాయితీ వేరుసెనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు సుబ్రమణ్యం, నాగరాజు, సోము పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

తవణంపల్లె, జూన్ 7 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఉత్తర బ్రాహ్మణపల్లె ఎస్సీ వాడలో శనివారం ఉదయం జరిగింది. సంఘటనకు సంభందించి స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. ఉత్తర బ్రాహ్మణలపల్లెకు చెందిన బి.గోవిం దయ్య కుమారుడు బిజి.త్రినాథ్ (25) అనే యువకుడు శనివారం ఉదయం తన ఇంటి ముందు వున్న రేకుల షెడ్డులో పేపర్ ప్లేట్లు తయారు చేసే మిషన్‌ను మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు.దీనితో అతన్ని వెంటనే చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 22ఏ నుంచి ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విముక్తి కల్పిస్తుంది.

– ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి విద్య, జూన్ 7 ప్రభాతవార్త



రాజకీయ కక్షసాధింపులో భాగంగా నగరంలోని పలు ప్రాంతాలను 22ఏ కింద వైసిపి నాయకులు చేర్చారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. గత ప్రభుత్వంలో 22ఏ కింద చేర్చిన ప్రాంతాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వీలైనంత త్వరగా విముక్తి కల్పిస్తుందని ఆయన చెప్పారు. శనివారం ఉదయం గంగమ్మగుడి ప్రాంతంలో జరిగిన తాతానగర్ వాసుల కృతజ్ఞతా సమావేశం జరిగింది. సర్వేనంబర్ 4048లో 2 ఎకరాల 49 సెంట్ల భూమిలో గంగమ్మగుడికి చెందిన భూమి కొంత ఉందని గతంలో 22ఏ కింద తాతానగర్ ప్రాంతాన్ని చేర్చారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన వెంటనే సర్వేనంబర్ 4048 ను సబ్ డివిజన్ చేసి గంగమ్మ గుడికి 70 సెంట్లు మిగతా భూమిని తాతానగర్ వాసులకు కేటాయించి 22ఏ నుంచి విముక్తి కల్పించింది. దీంతో తాతానగర్ వాసులకు ప్రొసీడింగ్స్ కాపీలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందచేశారు. ఈ ప్రొసీడింగ్స్ త్వరగా రావడంలో పులుగోరు మురళీ, భరణి యాదవ్ ల కృషి అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. రాజకీయ లబ్ది కోసం మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నగరంలోని పలు ప్రాంతాలను 22ఏ కింద చేర్చారని ఆ ప్రాంతాలన్నిటిని 22ఏ నుంచి విముక్తి కల్పిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వైసిపి కుట్రలు ప్రజలు లెక్క చేయకుండా నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారించి వారి రుణం తీర్చుకుంటానని ఆయన చెప్పారు. 22ఏ కింద చేర్చిన ప్రాంతాల ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. నివాస ప్రాంతాలను 22ఏ కింద చేర్చడమే కాకుండా రోడ్లు బ్లాక్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆయన చెప్పారు. పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, మంత్రి నారా లోకేష్ లకు అండగా ప్రజలు నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, సూరా సుధాకర్ రెడ్డి, దొడ్డారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హేమంత్ కుమార్ యాదవ్, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, మహేష్ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, నరసింహులు నాయుడు తదితరలు పాల్గొన్నారు.సిఎం,డిసిఎం,మంత్రిపై ఫేస్‌బుక్‌లో అనుచితపోస్టు

## పసుపులేటిసురేష్‌పై చర్యలు తీసుకోండి

తిరుపతి,జూన్ 7ప్రభాతవార్త:



రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్‌కళ్యాణ్,విద్యాశాఖమంత్రి నారాలోకేశ్‌ను కించపరిచే విధంగా వైసిపి నేత పసుపులేటి సురేష్ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టాడని తెలుగు యువత అధికారప్రతినిధి కంకణాల రజినీ కాంత్‌నాయుడు తెలిపాడు. ప్రజాస్వామ్యంలో ద్రోహులుగా, విద్యార్థిని హత్యచేస్తున్నట్లు చిత్రాలను చిత్రీకరించి సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో పోస్టు చేయడంపై వైసిపి నేత సురేష్‌పై జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుకు ఫిర్యాదు చేశాడు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ,ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఫిర్యాదుకు పసుపులేటి

## జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు ముగ్గురు ఎంపిక

సదుం, జూన్ 7, ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు జాతీయ ప్రతిభా ఉపకారి వేతనాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయ కుమార్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరంలో 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన ఏ రుచిత, ఎస్ అజ్వా తస్నీం, సి. రెడ్డి లక్ష్మిలు ఉపకారవేతనంకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ ఉపకారవేతనాలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్య శాఖ అధికారులు సిద్ధరామయ్య, దామోదర, ప్రధానోపాధ్యాయుడు జయకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, అభినందించారు.

## సరైన కాలంలో పంటల సాగు

యాదమరి, జూన్ 7 ప్రభాతవార్త:



రైతులు సరైన కాలంలో విత్తనాలు విత్తి పంటలు సాగు చేసుకోవాలని ఏరువాక కో-ఆర్డినేటర్ బి.సంధ్య పిలుపునిచ్చారు. యాదమరి మండల పరిధిలోని కాశిరాళ్ళలో శనివారం కలికిరి కృషి విజ్ఞానకేంద్రం సమన్వయకర్త డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఏరువాక కో-ఆర్డినేటర్ బి.సంధ్య మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్‌లో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సరైన సమయంలో పంటలు సాగు చేసుకోవాలన్నారు. అలాగే వరి, వేరుసెనగ, చిరుధాన్యాలు పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునన్నారు. తిరుపతి పశు విజ్ఞాన కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పాడి పరిశ్రమ రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే అధిక పాలను ఉత్పత్తి చేయవచ్చునన్నారు. మాదిరెడ్డిపల్లి పశు వైద్యాధికారిణి డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పాడి రైతులకు పశుసంవర్ధకశాఖ పశుగ్రా విత్తనాలను సబ్సిడీ ధరలకు అందిస్తోందని, ఈ విత్తనాలను రైతులు పొలాల్లో పండించి పశువులకు ఆహారంగా ఉపయోగించుకోవాలన్నారు. అనంతరాజులపేట ఉద్యాన కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రాజానాయక్ మాట్లాడుతూ మామిడి, కొబ్బరి పంటలో అంతర పంటలు సాగు చేసి రైతులు లబ్ది పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జీలు, వైస్ ఎంపిపి హరినారాయణ, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర విజయవంతానికి పునరంకితం : గువ్వల

చౌడేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త



ప్రముఖ శక్తిక్షేత్రం బోయకొండ గంగాపురంలో ఈనెల 9న జరగబోయే యోగాంధ్ర దినోత్సవాన్ని విజయవంతానికి పునరంకితమవుదామని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి)అన్నారు. బోయకొండ గంగాపురానికి సమీపంలో దాదాపు 2వేల మందితో యోగాసనాలు వేసే విధంగా స్థలాన్ని పరిశీలించారు. అదే విధంగా తగినన్ని ఏర్పాట్లను చేసేందుకు సన్నాహాలు చేసారు. టూరిజం అధికారిణి గౌరీ, పుంగనూరు రూరల్(చౌడేపల్లి) సిఐ రాంభూపాల్, ఎస్ఐ నాగేశ్వరరావు, తేదేపా సీనియర్ నాయకుడు శ్రీధర్‌రాజు(గిరి), బోయకొండ సుబ్బు, అర్జున్, సోము, రెడ్డి, మండలస్థాయి అధికారులు, తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈద్-అల్-అదా(బక్రీద్)

చౌడేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త



త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. పట్టణంలోని రెండు మసీదుల నుంచి ముస్లింలు ర్యాలీగా చెడుగుట్లపల్లి ఈద్గా వద్దకు చేరుకొన్నారు. అక్కడ మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అదే విధంగా దాదేపల్లి, ఖాన్‌సాబ్‌మిట్ట, బుటకపల్లి, లద్దిగం, కోటూరు, ఎ.కొత్తకోట, అంకుతోటపల్లి, మర్రిమాకులపల్లి తదితర గ్రామాల సమీపంలోని ఈద్గా, మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు.

## సక్రమ యాజమాన్య పద్ధతులతో వేరుశెనగ అధిక దిగుబడి

చౌడేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త



సక్రమ యాజమాన్య పద్ధతులు పాటిస్తే వేరుశెనగ పంటలో అధిక దిగుబడి సాధించ వచ్చునని వ్యవసాయాధికారిణి జ్యోతమ్మ అన్నారు. మండలంలోని దుర్గసముద్రం ఆర్ఎస్‌కెలో కలికిరి, కెవికె సమన్వయకర్త ముంజుల ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేరుశెనగలో అధిక దిగుబడుల కోసం పాటించాల్సిన పద్ధతులను వివరించారు. సస్యరక్షణ విభాగ శాస్త్రవేత్త వై.పీరుసాహెబ్ టోమోటా పంటను ఆశించే తెగుళ్ళు వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. జివిఎస్ నవీన్, పశుసంవర్ధకశాఖ నందకుమార్, పట్టు పరిశ్రమ రమణ, రైతులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పండగ శుభాకాంక్షలు

కుప్పం, జూన్ 7 ప్రభాతవార్త



కుప్పంలోని ముస్లిం సోదరులకు సిఎం చంద్రబాబు నాయుడు తరపున ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియ జేశారు. కొత్తపేట ఈద్గా వద్దకు స్థానిక నేతలతో కలసి ఆయన చేరుకుని మైనార్టీ సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేసి పండగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ బి.ఆర్.సురేష్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్,మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్యేంద్రశేఖర్, కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు తదితరులు పాల్గొన్నారు.

## దారిని మూసేశారని పోలీసులకు ఫిర్యాదు

శాంతిపురం, జూన్ 7 ప్రభాతవార్త



మండలంలోని శెట్టిబళ్ల గ్రామంలో దారిని ఓ వ్యక్తి ట్రెంచ్ తవ్వి మూసేశాడని విఆర్వో చెంగలరాయలు రాళ్లబూదుగూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శెట్టిబళ్ల గ్రామంలో దారి సమస్య ఏర్పడడంతో గోపాల్ అనే వ్యక్తి ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదు చేశారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో తాను సర్వే చేపట్టి సర్వే నెం 150/1లో పది అడుగుల దారి సౌకర్యం కల్పించామన్నారు. అయితే గ్రామానికి చెందిన మోహన్ కృష్ణ అనే వ్యక్తి జెసిబి ద్వారా ట్రెంచ్‌ను కొట్టి దారి లేకుండా చేశాడని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని విఆర్వో ఫిర్యాదులో పేర్కొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## భక్తిశ్రద్ధలతో బక్రీద్

పుంగనూరు రూరల్, జూన్ 7, ప్రభాతవార్త



పట్టణంలో బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక నానా సాహెబ్ పేటలో గల ఈద్గా మైదానం వద్ద వేల సంఖ్యలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో శనివారం ఉదయం 10 ప్రాంతంలో సామూహికంగా ప్రార్థన చేశారు. త్యాగానికి ప్రతీక నిర్వహించే బక్రీద్ పండుగను సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలని మత గురువులు కోరారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు అలింగణం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సిఐ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈద్గా ప్రాంతంలో తాత్కాలికంగా వాహన రాకపోకలను మళ్లించారు.

## సాంకేతికతో వ్యవసాయాభివృద్ధి సాధ్యం

– మండల క్లష్టర్ ఇన్‌చార్జీ మోహన్ మురళి

వెదురుకుప్పం, జూన్ 7 ప్రభాతవార్త :



వ్యవసాయంలో సాంకేతికను తీసుకురావడంలో అభివృద్ధి సాధ్యమవుతుందని మండల టిడిపి క్లష్టర్ ఇన్‌చార్జ్ మోహన్ మురళి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయం రంగంలో నూతన పద్ధతులు ప్రయోగాత్మకంగా తీసుకురావడం వలన తక్కువ ఖర్చు అధిక దిగుబడి సాధ్యమవుతుందన్నారు. శాస్త్రవేత్తలు నూతన పద్ధతులతో పంట సాగు, యాంత్రీకరణ తదితర విషయాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న విధానాలు వివరించారు. పంటల సాగులో పాటించవలసిన మెలకువలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాస్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ సహాకులు దయాకర్, వెటర్నీ సిబ్బంది గణేష్, రైతులు పాల్గొన్నారు.

## సబ్సీడి విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

వెదురుకుప్పం, జూన్ 7 ప్రభాతవార్త :



రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడి వేరుశెనగ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ టీడీపీ మండల అధ్యక్షులు మోహన్ మురళి అన్నారు. వెదురుకుప్పం రైతు సేవా కేంద్రంలో శనివారం సబ్సీడి వేరుశెనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకోసం సబ్సీడి ధరలకు విత్తనాలు అందించే కార్యక్రమం తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాకులు దయాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కంటి వైద్య శిబిరం

పుంగనూరు రూరల్, జూన్ 7, ప్రభాతవార్త

పట్టణంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఛైర్మన్ డాక్టర్ శివ తెలిపారు. పట్టణంలోని బి ఎం ఎస్ క్లబ్ ఆవరణంలో ఉదయం 10 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. నిపుణులైన కంటి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. అలాగే అవసరమైన వారికి ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

చిత్తూరురూరల్, జూన్ 7 ప్రభాతవార్త:



బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ శనివారం ముస్లీంలతో కలసి పలు మసీదులలో ప్రార్థనలు చేసారు. నగరపాలక పరిధిలోని ప్రశాంత్‌నగర్, గిరింపేట ఈద్గాలో బక్రీద్ పర్వదినాన అల్లా ఆశీస్సులతో ముస్లీం సోదరులందరూ సుఖసంతోషాలతో వుండాలని, ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఎప్పుడు ఏ అవసరం, సమస్యలు వున్న తన దృష్టికి తీసుకొని రావాలని, కులాలు, పార్టీలు, మతాలకు అతీతంగా అందరికీ మంచి చేయాలన్నదే తన ఉద్దేశమని, మంచి చేయడానికే తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే సికె బాబు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, తెదేపా నాయకులు వసంత్‌కుమార్, కాజూరు బాలాజీ, ముస్లీం మతపెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో విజయం విద్యార్థుల ప్రతిభ

చిత్తూరురూరల్, జూన్ 7 ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ సంవత్సరపు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటర్ ఫలితాల్లో విజయం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని విజయం విద్యాసంస్థల అధినేత డా.ఎం. తేజోమూర్తి తెలిపారు. ఎంపిపిలో రాజశ్రీ(466),కె.పవన్‌కుమార్ (466), టి. ప్రణీత( 466), పి. వేణి( 465), ఎం. ధనవి(465), విష్ణుప్రియ (465), నాగవర్షిత (465), బైపిపి నందు టి. జ్యోష్న (429), ఎంఈసిలో డింపుల్ భవ్యశ్రీ (492), సిఈసి నందు సోమంత్‌కుమార్ (484) మార్కులు సాధించారని పేర్కొన్నారు. తమ కళాశాలలో అనుసరించే ఉన్నతమైన విద్యాప్రమాణాలు, భోదన ప్రణాళికలు కారణమని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఎం. శైలజామూర్తి తెలిపారు. విద్యార్థులను విద్యాసంస్థల అధినేత, ఈడిలతో పాటు ప్రిన్సిపాల్ ఎం. జీవరత్నంనాయుడు, అధ్యాపక బృందం అభినందించారు.

## కారు లారీ ఢీ

పూతలపట్టు, జూన్ 7, ప్రభాతవార్త



మండల పరిధిలో పేట అగ్రహారం ఓవర్ బ్రిడ్జి సర్వీస్ రోడ్డు సమీపాన శనివారం లారీ కారు ఢీ కొన్న సంఘటన చోటు చేసుకుంది. సమాచారం మేరకు నేషనల్ హైవే పెట్రోల్ టీం స్థలానికి చేరుకొన్నారు. వివరాలకెళితే కావ్య (35) రామ్మోహన్ (45) మధుమోహన్ (43) తిరుపతి నుండి గాజులపల్లి కేఏ05ఎంఎఫ్8802 కారులో వెళుతుండగా చెన్నై నుండి కలకడకు టీఎన్ 10 బికె 70 57 గల లారీ వెళుతుండగా ఢీ కొట్టినట్లు పోలీసులు తెలిపారు. మండలంలో చోటి చేసుకుంది. సీఐ కృష్ణమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

సదుం, జూన్ 7, ప్రభాతవార్త

సదంలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పీలేరుకు చెందిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తెలిపారు. శస్త్ర చికిత్సకు ఎంపికైన వారికి తిరుపతిలోనే శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి వైద్య శాలలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

## రేణిగుంట రైల్వే స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు....

.రేణిగుంట జూన్ 7 ప్రభాతవార్త



రేణిగుంట రైల్వే స్టేషన్‌లో శనివారం సాయంత్రం జి ఆర్ పి, ఆర్పిఎఫ్ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైల్వే డిఎస్పి హర్షిత సూచనలతో అక్రమ గంజాయి రవాణాపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్లోని అన్ని ప్లాట్ఫార్మ్‌పై, బుకింగ్ ఆఫీస్ వద్ద, వెయిటింగ్ రూమ్లలో, వాహనాల పార్కింగ్ ల వద్ద, చివరకు టాయిలెట్లను కూడా వదలకుండా క్షుణ్ణంగా పరిశీలించారు. రైల్వే స్టేషన్ కు వచ్చిన ప్రతి రైలు ఎక్కి అన్ని బోగీలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను కిందకు దింపి ప్రశ్నల వర్షం కురిపించారు. తనిఖీల్లో పోలీస్ డాగ్ సహాయాన్ని తీసుకున్నారు. ప్రయాణికులకు దొంగతనాలు, గంజాయి అక్రమ రవాణా,పేలుడు పదార్థాల రవాణా,ఆగంతుకుల కదలికలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తుల సమాచారం ఇవ్వాలని ప్రయాణికులను కోరారు. భారతీయ రైల్వేలు ప్రజల ఆస్తి అని ప్రజల ఆస్తిని కాపాడుకోవలసిన బాధ్యత పౌరులపై ఉందన్నారు. టిక్కట్టు లేని ప్రయాణం నేరమని టిక్కెట్ లేకుండా రైల్వే ప్లాట్ఫామ్ పై రాకూడదని హెచ్చరించారు. రైల్వే స్టేషన్లో పనిచేస్తున్న వెండర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ఐడి కార్డ్ ధరించాలన్నారు. అలా ధరించని పక్షంలో కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. రాత్రి సమయాల్లో భిక్షాటన చేసేవారు రైల్వే స్టేషన్ ను విడిదిగా వాడుకోకూడదన్నారు. రాత్రి సమయంలో ప్లాట్ఫాములపై గస్తీ ముమ్మరం చేసి టిక్కట్టు లేని వారిని బయటకు పంపుతామన్నారు. పోలీసుల కళ్ళు కప్పి రైల్వే స్టేషన్లోకి వచ్చే వారిపై తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో రేణిగుంట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, జి ఆర్ పి ఎస్ఐ రవి, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, జి ఆర్ పి సిబ్బంది పాల్గొన్నారు...

## కడలి తరంగాల్లా కదలి వచ్చిన భక్త జనం:శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు

శ్రీకాళహస్తి,జూన్ 7 ప్రభాతవార్త



శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. తండోపతండాలుగా కడలి తరంగాల్లా భక్తులు కదలి వచ్చారు.ఆలయంలో వెలసిన శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. కాగా అభయవెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు జరిపారు. వచ్చిన భక్తులు క్యూలైన్లలో నిరీక్షించకుండా ఇఓ డి.బాపిరెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షించారు.ఆలయంలోనూ, పట్టణంలో ఎటు చూసినా భక్తుల సందడికనబడింది. వ్యాపార సంస్థలు హోటళ్ళు కిట కిట లాడాయి. ఉదయం నుంచి ఆలయంలో వరదలా భక్తులు కదలి వచ్చారు.రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకున్న భక్తులకు దర్శనానికి దక్షిణామూర్తి ఆలయం పక్క నుంచి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి సత్వర దర్శనంకు అవకాశం కల్పించారు. విఐపిల తాకిడి అధికమైంది. సామాన్య భక్తులు గంటల తరబడి స్వామి అమ్మవార్ల ధర్శనానికి నిరీక్షించాల్సి వచ్చింది. ఒక్కసారిగా ఆలయానికి భక్తుల వరదలా రావటంతో కొందరు భక్తులు తోసులాటకు అవకాశం కల్గింది. ఆలయంలో ఎవరు సామాన్యభక్తులో ఎవరు విఐపిలో అర్థం కాని పరిస్థితి చోటు చేసుకుంది.ఆలయాధికారులు ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెడుతున్నా దళారులు, అక్రమ సంపాదనపరులు మరో దారి ఎంచుకున్నారు. శనివారం క్యూలైన్లలో ఉన్న సామాన్యభక్తులు అంతరాలయ దర్శనానికి వెళుతున్న వారికి సంబంధించి వారిని ఎందుకు అనుమతిస్తున్నారని ప్రశ్నించటం కనబడింది.

### వేద పండితులు ఆలస్యం . . . భక్తుల నిరీక్షణ . . .

ఆలయంలో మధ్యాహ్నం 1గంటకు డ్యూటీలు మారుతారు. షిఫ్టుల్లో పని చేసే వారు మారటం జరుగుతుంది.ఈ సమయంలో పూజలకు కూర్చొన్న భక్తులు అసహానానికి గురౌతున్నారు. మధ్యాహ్నం డ్యూటీకి వచ్చే వేదపండితులు ఆలస్యంగా రావటంతో భక్తుల్లో అసంతృప్తి చోటు చేసుకుంటుంది. డ్యూటీకి వచ్చే వారు కొంత ముందు వస్తే ఈ సమస్య ఉండదు. దళారులను కట్టడి చేయటానికి దర్శనాల స్లాట్లును కంట్రోల్ చేయటానికి ఇఓ సెక్యూరిటి డ్యూటీ పాస్‌లు జారి చేస్తున్నారు. ఆతనికి కేటాయించిన పాయింట్లోనే విధి నిర్వహించాలని సూచించారు. ఇక శివ సేవకుల సేవలకు అత్యధిక ప్రాధాన్య ఇస్తున్నారు.ఆలయంలోపల సెక్యూరిటి కనబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇఓ డి.బాపిరెడ్డి ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం ఆలయాధికారులుఅ ందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 5600 జరిగాయి ప్రత్యేక దర్శన టక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 8వేల మంది స్వామి అమ్మవార్ల అబిషేకాలు 86 జరగగా శనీశ్వరునికి అభిషేకాలు 145 జరిగాయి.సాయంత్రం వరకు సుమారు పాతిక వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.

## ఆగ్నేయ గణపతి ఆలయానికి మహర్దశ

శ్రీకాళహస్తి, జూన్ 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న నవసంధి వినాయకుల ఆలయాల్లో ఆగ్నేయ గణపతి ఆలయానికి మహర్దశ కల్పించనున్నారు. శనివారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపంలో బాలాలయ స్థాపన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి ఆదేశాలతో డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి హాజరయ్యారు. పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో తొమ్మిది వినాయక ఆలయాలు ఉన్నాయి. వాటిని బాగు చేయటానికి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపధ్యంలో శనివారం ఆగ్నేయ గణపతి ఆలయాన్ని పునర్నిర్మాణానికి బాలాలయ స్థాపన చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్, కరుణాకర్ గురుకుల్, దక్షిణామూర్తి, అచ్చితా గురుకుల్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కలశ స్థాపన, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుని ఆదుకోండి

తొట్టంబేడు, జూన్ 7 ప్రభాతవార్త



మండలంలోని చిన్న కనపర్తికి చెందిన రోషన్ (12) సైకిల్ తొక్కుతూ కింద పడ్డాడు. గ్రామానికి చెందిన రోషన్ తండ్రి వరికోత మిషన్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఆయన కుమారుడు రోషన్ సైకిల్ తొక్కుతూ జారి పడ్డారు. ఆతని కడుపులో సైకిల్ హ్యాండిల్ కడుపులో గుచ్చుకుంది. దాంతో పెద్ద పేగులోకి దిగబడింది. తిరుపతిలోని అన్ని కార్పొరేట్ ఆసుపత్రులకు తిరిగామని అయితే చివరకు వవేలూరు సిఎంసికి తరలించారన్నారు. ఇప్పటికే రూ.4లక్షలు అప్పులు తీసి పెట్టామని కానీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికే అప్పులు ఇచ్చే దాతలు కూడా కరువయ్యారని దాతలు ఆదుకోవాలని కోరారు.

## వెబ్ కౌన్సెలింగ్‌ను వ్యతిరేకించిన ఉపాధ్యాయులు

తొట్టంబేడు, జూన్ 7 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వెబ్ కౌన్సిలింగ్‌ను వ్యతిరేకిస్తూ యుటిఎఫ్ శనివారం ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు తొట్టంబేడు ఎంఆర్‌సి కేంద్రం వద్ద ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు హాజరై నిరసన తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న వెబ్‌కౌన్సిలింగ్‌లోని లోటు పాటులను ఉపాధ్యాయులు ఎదుర్కొన్న సమస్యలు వారికి జరిగిన అన్యాయాలు మీద జిల్లా నాయకులు హాజరై ఉపాధ్యాయులకు మ్యానువల్ కౌన్సిలింగ్ జరిగితే జూనియర్ ఉపాధ్యాయులకు కూడా మేలు జరుగుతుందని ఎస్‌జిటి ఉపాధ్యాయుల వేల సంఖ్యంలో ఉండటం వల్ల ఆప్షన్ పెట్టుకోవటంలో కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి ఖచ్చితంగా మ్యానువల్ కౌన్సెలింగ్ జరపాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులుసూర్యప్రకాష్, శ్రీనివాసులు, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టెన్జింగ్ నార్గే జాతీయ సాహస పురస్కారానికి దరఖాస్తులు ఆహ్వానం

– సెట్విన్ సిఈఓ మోహన్ కుమార్

తిరుపతి క్రీడ, జూన్ 7, ప్రభాతవార్త

యువజన సర్వీసులు, క్రీడ శాఖ సూచనల మేరకు అర్హత కలిగిన అభ్యర్థులు టెన్జింగ్ నార్గే జాతీయ సాహస పురస్కారం కొరకు నామినేషన్‌లు కోరుతున్నట్లు సెట్విన్ సిఈఓ మోహన్ కుమార్ పిలుపునిచ్చారు. దీనికి అభ్యర్థి 2023, 2024 సంవత్సరాలలో భూమి మీద, నీటి మీద, గాలి నందు సాహస కృత్యములు చేసిన వారు జీవిత కాలంలో ఏదేని సాహస కృత్యములలో ప్రతిభ సాధించిన అర్హత కలిగి ఉంటారన్నారు. హెచ్‌టిటిపిఎస్://అవార్డ్స్.జివోవి.ఇన్ ఆన్‌లైన్‌లో తమ వివరాలు పొందుపరిచి దరఖాస్తును ఈ నెల 1వ తేది నుండి 30వ తేది సాయంత్రం 5 గంటలలోపు నమోదు చేసుకున్న వారు అర్హులు అన్నారు. జిల్లాలోని అర్హత కల్గిన సాహస కృత్య వీరులు తమ వ్యక్తిగత వివరాలు, ఏ రంగంలో అనగా, భూమి, నీటి, గాలి నందు చేసిన సాహస కృత్య వివరాలు వెబ్‌సైట్ నందు సవివరంగా పూర్తిచేసి అప్‌లోడ్ చేయవల్సిందిగా ఆయన తెలిపారు.

## ఇంటర్ అడ్వాన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి, జూన్ 7 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఇంటర్ అడ్వాన్సు సప్లిమెంటరీ ఫలితాలలో రాయలసీమ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపిసి గ్రూప్‌లో సత్ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ కాయం సుబ్బరామిరెడ్డి శనివారం వివరించారు. శనివారం ఫలితాలు వెలువడ్డాయని ఈ ఫలితాల్లో తమ కళాశాలవిద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. ఎంపిసి గ్రూప్ నందు జిఎంవంశిక 464 మార్కులు సాధించిందని గ్రూప్‌లో 270కి 270 సాధించినట్లుతెలిపారు. అలాగే కె.విష్ణుప్రియ 464 మార్కులు సాధించారని గ్రూప్‌లో 270కి 270మార్కులు సాధించినట్లుతెలిపారు. అలాగే జి.దొనికా ప్రియ 462 మార్కులు సాధించిందని గ్రూప్‌లో 270కి 270 సాధించినట్లు తెలిపారు. కె.విష్ణుప్రియ 462 మార్కులు సిఇఒ గ్రూప్ నందు పి.నిష్తా అమీనా 487 మార్కులు, వి.ద్రాక్షాయణి 481 మార్కులు సాధించినట్లు వివరించారు. బైపిసి గ్రూప్‌లో బి.షరన్ ప్రియ 429, ఎస్‌కె బుషర యాస్మిన్ 415 మార్కులు సి.మౌనిక 402 మార్కులు సాధించి కళాశాల పేరుప్రఖ్యాతుల్ని ఇనుమడింపజేసారన్నారు. అత్యధిక మార్కుల సాధనలో కృషి చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులను కళాశాలమేనేజ్‌మెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరామిరెడ్డితో పాటు ప్రిన్సిపల్ జయభారత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## కొండకెళ్లాలంటే కష్టాలే గోవిందా...!

సత్యవేడు, జూన్ 7 ప్రభాతవార్త:



మండలంలో సత్యవేడు ఆర్టీసీ డిపో నుంచి గతంలో నిరంతరం నడిచిన సత్యవేడు–తిరుమల ఎక్స్‌ప్రెస్ సర్వీసులన్నీ నేడు తిరుపతి నుంచి తిరుమలకు తిప్పుతున్నారు. ఇదేంది ఈ అన్యాయం...గతంలో ఒక్కో సర్వీసు 22 వేలకుపైగా కలెక్షన్ వచ్చేది అలాంటి సర్వీసులను నేడు అధికారులు తిరుపతి నుంచి తిరుమలకు నడపడం వల్ల నష్టాలే తప్ప ఆదాయం లేదన్న సంగతి సత్యవేడు ఆర్టీసీ డిపో అధికారులకు, ఆర్టీసీ ఉన్నతాధికారులకు తెలిసినా చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఒకటా రెండా... ఏకంగా ఏడు సర్వీసులను అధికారులు నష్టాల్లోనే తిప్పుతున్నారు. సత్యవేడు నుంచి గతంలో ఈ సర్వీసులన్నీ తిరుమలకు నడపడం, తద్వారా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం ఆర్టీసీకి ఆదాయం కూడా వచ్చేది. వీటిని యధావిధిగా నడపాల్సిన అధికారులు తిరుపతి నుంచి తిరుమలకు నడపడం వల్ల సత్యవేడు, ఊత్తుకోట, నాగలాపురం, పిచ్చాటూరు, నింద్ర, పుత్తూరు, నారాయణవనం ప్రాంతాల నుంచి తిరుమలకు వెళ్లాల్సిన భక్తులు నేడు నానా తంటాలు పడుతున్నారు. డిపో నుంచి అన్ని ఆర్డినటరీ సర్వీసులే నడపడం వల్ల ప్రయాణికులు విధిలేక ఇతర డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఆశ్రయించాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఇదే సమస్యపై గత వారం రోజుల క్రితం సత్యవేడు పర్యటనకు వచ్చిన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీకి సంబంధించిన వివిధ సంఘాల నేతలు వినతులు సమర్పించారు. వారం గడిచినప్పటికి ఈ సర్వీసులను ఇంకా సత్యవేడు డిపోకు పంపకపోవడం, డిపో నుంచి కండక్టర్లు, డ్రైవర్లు తిరుపతికి వెళ్లి అక్కడి నుంచి విధులు నిర్వర్తించి తిరిగి ఇంటి ముఖం పట్టాల్సిన పరిస్థితి వస్తోంది. డిపోకు మంచి కలెక్షన్ ఇచ్చే సర్వీసులను ఇలా అవగాహన లోపం, ఇతర కారణాలతో నష్టాల బాటలో తిప్పుతుండడం పట్ల ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే లెక్కలు చూపి నష్టం నష్టం అంటూ ఆ ఏడు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను రద్దు చేయడం ఖాయమనే ప్రచారం జోరుగా సాగుతోంది.

## పుత్తూరు రైల్వేస్టేషన్‌లో పరిశీలించిన తిరుపతి ఆర్‌పీఎఫ్ పోలీసులు

పుత్తూరు రూరల్, జూన్ 7 ప్రభాతవార్త:



పుత్తూరు ఓపీ రైల్వేస్టేషన్ పరిధిలో తిరుపతి డీఎస్‌ఆర్‌పీ ఉత్తర్వుల మేరకు ఆర్‌పీహెచ్‌సీ ఎం.హరినాథరాజు ఆర్‌పీఎఫ్ ఎస్ఐ డి.పెరుమాళ్, ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ కార్తీకేయన్, జీఆర్‌పీ సిబ్బంది, ఆర్‌పీఎఫ్ సిబ్బంది కలసి సప్తగిరి ఎక్స్‌ప్రెస్, గరుడాద్రి ఎక్స్‌ప్రెస్, తిరుపతి మెమో ఎక్స్‌ప్రెస్ రైలు బండిలో గంజాయి, లిక్కర్, డ్రగ్స్ నిమిత్తం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రైళ్ళలో మత్తు పదార్థాలు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. పుత్తూరు రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

కేవీబీ పురం, జూన్ 7 ప్రభాతవార్త:

మండలంలోని కోవనూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పిడుగు కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం మృతుడు కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అలాగే ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆ కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు కిషోర్‌రెడ్డి, పాలమంగళం రమేష్, అయ్యప్ప, మురగయ్య, తదితరులు నివాళులర్పించారు.

## సాంబయ్య కుటుంబానికి పోలీసు శాఖ సాయం

కేవీబీ పురం, జూన్ 7 ప్రభాతవార్త:

మండలంలోని కోవనూరు గ్రామానికి చెందిన సాంబయ్య తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ మృతి చెందడంతో తిరుపతి ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు శాఖ తరపున అంత్యక్రియలు లక్ష రూపాయలు నగదును కేవీబీ పురం ఎస్ఐ నరేష్ మృతుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సాంబయ్య విధి నిర్వహణలో అంకితభవం క్రమశిక్షణతో పని చేసే వారన్నారు. అటువంటి వ్యక్తి మా మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. సాంబయ్య కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## మండలంలో వైభవంగా బక్రీద్ వేడుకలు

కేవీబీ పురం, జూన్ 7 ప్రభాతవార్త:

కేవీబీ పురం మండలంలోని అంజూరు, రాగిగుంట, పెరిందేశం, ఓలూరుపాళెం, ఆరె తదితర మండల గ్రామాల్లో ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. మసీదుల్లో ప్రార్థనలు చేసి అల్లా స్మరించారు. ఓల్లూరుపాళెంలో వెలసిన మసీదుల్లో అన్నదానం, వస్త్రదానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు హిందువులు, ముస్లిం సోదరులు స్నేహభావంతో ఆనందంగా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమనాయుడు విగ్రహ స్థాపన పనుల పరిశీలన

విజయపురం, జూన్ 7 ప్రభాతవార్త:



ప్రజా నాయకుడు, మాజీ మంత్రి, దివంగత నేత గాలి ముద్దుకృష్ణమనాయుడు విగ్రహాన్ని మండలకేంద్రంలో కార్యాలయాల సమీపంలో ఏర్పాటు చేసేందుకు మండల టీడీపీ నాయకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చినబాబు విజయపురం వచ్చి స్వయంగా పార్టీ నాయకులతో కలసిపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించాలని స్థానిక టీడీపీ నాయకులకు సూచించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు రమేష్‌రాజు, బాబు యాదవ్, దశరథరాజు, ముని భాస్కర్‌రాజు, శివలింగం, బాలాజీనాయుడు, కపిల్, గాలి రమేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఆముదాల వలస ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి, జూన్ 7ప్రభాతవార్త



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శనానికి దేశ విదేశాల నుంచి భక్తులు అతిధులు కదలి వస్తున్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో హాజరై పూజలు జరిపించుకుంటున్నారు. ఈ నేపధ్యంలో శనివారం ఆముదాలవలస ఎంఎల్‌ఏ కూన రవికుమార్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. ఈ సందర్భంగా వారికి దక్షిణ గోపురం వద్ద తెలుగుదేశం పార్టీకి చెందిన బాలాజిరెడ్డి ఆలయ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంచేసుకున్న వారికి మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.

## శాసనసభ్యుని సత్కరించిన మసీదు కమిటి

శ్రీకాళహస్తి, జూన్ 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని మైనారిటి ముస్లింల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రార్ధనాలయాల వద్ద అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ద చూపుతున్న శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డిని శనివారం బక్రీద్ సందర్భంగా ఈదుల గుంట ఈద్‌గాహ్ వద్ద శుభాకాంక్షలుచెప్పటానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను జామియా కమిటి తరఫున అధ్యక్షులు బి.యస్ అక్రమ్, తాలుకా ఖాజీ మున్నాసాహెబ్ సారధ్యంలో సన్మానం జరిపారు. దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఫ్తినయిం సాహెబ్ రెండు కోర్కెలను కోరారు. స్పందించిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మీరు ఓ కమిటిగా ఏర్పడి నివేదికలను తయారు చేయాలన్నారు. మత గురువులు ముఫ్తినయిం, పేష్ ఇమాం రేహాన్ ఆశీర్వదించారు.

## సిడిపిఓ రాజేశ్వరి నియామకం

శ్రీకాళహస్తిరూరల్, జూన్ 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి సిడిపిఓగా రాజేశ్వరిని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. పుంగనూరులో సిడిపిఓగా పని చేస్తున్న ఆమెను సాధారణ బదిలీల్లో శ్రీకాళహస్తికి బదిలి చేసారు. ఆమె శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న శాంతి దుర్గను ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలోని శాంతి పురం మండల సిడిపిఓగా బదిలి చేసారు.

## అన్నదానానికి రూ.లక్ష విరాళం

శ్రీకాళహస్తి, జూన్ 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన పథకానికి భక్తుల నుంచి విరాళాలు విరివిగా అందుతున్నాయి. ఆలయంలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో నిత్యాన్న ప్రసాదానికి ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేసి భక్తులు ఇచ్చే విరాళాలు డిపాజిట్ చేస్తున్నారు. దానిపై వచ్చే వడ్డీతో భక్తులు అన్న ప్రసాదాలు అందిస్తున్నారు. నెల్లూరు వాసి తేజ్‌గణేష్ రూ.ఒకలక్షా నూట పదహారు రూపాయలు విరాళంగా అందించారు. శనివారం ఉదయం ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారు ఆలయసూపరింటెండెంట్ నాగభూషణానికి తాము నిత్యాన్నదాన పథకానికి విరాళం ఇవ్వటానికి కోరారు. వారు వెంటనే ఆలయంలోని కార్యాలయానికి తీసుకొచ్చి డిడిని అందించారు. ఈ కార్యక్రమాల్లో సూపరింటెండెంట్ నాగభూషణం, ఎఇఒ సతీష్‌మాలిక్, పిఆర్ఓ రవికుమార్‌లు పాల్గొన్నారు. వారికి ఆలయంలో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసారు.

## భక్తి శ్రద్దలతో అలుగు నిలుపుట

శ్రీకాళహస్తిరూరల్, జూన్ 7 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం పాతావీరాపురంలో నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న 51వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో భక్తి శ్రద్దలతో అలుగు నిలుపు కార్యక్రమాలను నిర్వహించారు. ఇదో మహిమాన్విత కార్యక్రమాలు. ఆలయంలోని అంతరాయలంలో కుండపై కత్తిని నిలిపే కార్యక్రమాలు ఎంతో ముఖ్యమైనవి. ఉత్సవాల్లో భాగంగా అలుగునిలుపు కార్యక్రమాల్లో కలశాలను ఊరేగింపు జరిపారు. ఆదివారం అగ్నిగుండం నిర్వహించనున్నారు. శనివారం భక్తులు పసుపు బట్టలు ధరించి ఊరేగింపులో పాల్గొన్నారు.

## మహిళలను అగౌరవపరచిన మాజీ సిఎం క్షమాపణ చెప్పాలి!

శ్రీకాళహస్తి, జూన్ 7 ప్రభాతవార్త



మహిళలంటే గౌరవం లేని మాజీముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని మాజీ కౌన్సిలర్ నివేదిత మోరె శనివారం డిమాండ్ చేసారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమెమాట్లాడుతూ ఆంధ్రుల కలల రాజధాని ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగం పూజించుకోవటాన్ని జీర్ణించుకోలేని మాజీ ముఖ్యమంత్రి మహిళలను కించపరచే రీతిలో వ్యాఖ్యలు చేయటం తగదన్నారు. జగన్‌రెడ్డి పాలనలో కుంభకోణాలకు నిలయం కాగా నేడు చంద్రబాబునాయుడు పాలన అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. దానిని జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఆయన వ్యాఖ్యలపై మహిళా కమిషన్, ఎస్‌సి, ఎస్‌టి మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు వివరించారు. ఈ వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో మిన్నల్‌రవి, డాక్టర్ యం. ఉమేష్‌రావు, మునిరాజాయాదవ్, కోట చంద్రశేఖర్, వజ్రం కిషోర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## వేకువజామున భక్తితో గోవిందనామసంకీర్తనలు

తిరుపతి(రవాణ), జూన్ 7ప్రభాతవార్త:




మోక్షమార్గం పొందడానికి హరినామస్మరణ, హరి నామసంకీర్తన సులువైన మార్గమని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శనివారం వేకువజామున తిరుపతిపుణ్యక్షేత్రంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు చేపట్టిన నగర సంకీర్తన యాత్రికుల్లో , నగరవాసుల్లో భక్తిభావం చాటింది. శనివారం వేకువజామున రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు తొండడమనాటి సుబ్రమణ్యంరెడ్డి, సుశీల, మునికు మారి, పద్మ, కల్పన, ఉషారాణి, భారత్, పార్వతి, ధనలక్ష్మి, నిర్మలవాసురెడ్డి, మునినాథరెడ్డి, కస్పా పద్మనాభం, శాంభోలు హరినాథ్, పోన్నాలజేజిరెడ్డి, నాగరాజు,. రాజశేఖర్‌రెడ్డి వాసు, సాయిరెడ్డి తదితరులు తిరునామం ధరించి భజనలు చేసుకుంటూ ఆధ్యాత్మిక చింతనతో కదిలారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## సి.ఐ చిన్నగోవిందుపై శాఖపరమైన చర్యలు తీసుకోండి

–చంద్రగిరి నియోజకవర్గం వైకాపా ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతిరూరల్, జూన్ 07 ప్రభాతవార్త:



అధికార పార్టీకి, నాయకులకు కొమ్ముగాస్తున్న తిరుపతిరూరల్ సి.ఐ.చిన్న గోవిందుపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని చంద్రగిరి వైకాపా ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి డిమాండ్ చేసారు. ఈ మేరకు శనివారం పెద్దఎత్తున వైకాపా శ్రేణులతో డియస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. లింగేశ్వర్ నగర్ గ్రామ సర్పంచ్ ముసుకు కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి జరిగాయని, వేడుకలలో భాగంగా అభిమానులు, కార్యకర్తలు పంచాయతీలోని పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, బాణా సంచాలు కాల్చి, కేక్ కట్ చేసారని, అదిచూసి ఓర్వలేని టిడిపి నాయకులు కార్యకర్తలు ఫ్లెక్సీలను చించివేసారన్నారు. పోలీసులకు సమాచారం చేరవేయడంతో స్వయంగా సి.ఐ వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించివేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. టిడిపి, కూటమి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎందుకు చించలేదని ప్రశ్నించారు. సి.ఐ. చిన్నగోవిందుడు పచ్చచొక్కా ధరించి విధులు నిర్వహిస్తే బాగుంటుందన్నారు. వైకాపా శ్రేణులతో పాటు కూటమి నాయకులు కూడా పోలీసు స్టేషన్‌కుచేరుకుని, తమ ఫ్లెక్సీలను చించిన వైకాపా నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

### సినిమా తరహాలో పోలీసుస్టేషన్ ముందు సి.ఐ స్టంట్స్

తిరుపతిరూరల్ పోలీసుస్టేషన్ సి.ఐ సినిమా తరహాలో వైకాపా శ్రేణులను భయపెట్టడానికి లాఠి చేతబట్టి రోడ్డుపై లాఠితో కొడుతూ హెచ్చరికలు జారీ చేసారని వైకాపా నాయకులు తెలిపారు. పోలీసులు అందరూ లాఠిలు చెతబట్టి సిద్దంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. అంతే కాకుండా తనపై ఫిర్యాదు చేయటానికి శ్రేణులందర్ని వీడియో తీయించి, వింత సంస్కృతికి సి.ఐ తెరలేపారని తెలిపారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి

విజయపురం, జూన్ 7 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన విజయపురం గ్రామంలో గత కొద్ది రోజులుగా మంచినీటి బోరు బావి మోటారు మరమ్మతుకు గురవడంతో మంచినీటి కష్టాలు తప్పడం లేదని ఆ గ్రామ మహిళలు వాపోతున్నారు. ప్రభుత్వం గ్రామాల్లో మంచినీటి అవసరాలకు అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో మంచినీటి కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి బోరు బావి మోటారు మరమ్మతుకు గురైందని సంబంధిత ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయిందన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు ఏమవుతున్నాయని మహిళలు అడుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## వెబ్ కౌన్సిలింగ్ కాదు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించండి..!

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నిరసన

చంద్రగిరి, జూన్ 7 ప్రభాతవార్త:



ఉపాధ్యాయ బదిలీలలో వెబ్ కౌన్సిలింగ్ వద్దని, మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం ఎదుట శనివారం ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ చర్యలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 19న ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ సమక్షంలో ఉపాధ్యాయ సంఘాలు జరిపిన చర్చల్లో ఎస్జిటి ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే హామీని విస్మరించి వెబ్ కౌన్సిలింగ్‌కు ఏర్పాట్లు చేస్తుండటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు వెళ్ళడించారు. వెబ్ కౌన్సిలింగ్‌లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు వెయ్యికి పైగా ఆప్షన్లు ఇవ్వలసివుంటుందని, ఇది ఆచరణకు సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఇకనైనా ప్రభుత్వం మాన్యువల్ కౌన్సిలింగ్‌పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డి ప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, రామిరెడ్డి, మోహన, ప్రసన్నకుమార్, చెంచయ్య, హరిప్రసాద్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు

చంద్రగిరి, జూన్ 7 ప్రభాతవార్త:



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీనివాసుడు తన దేవేరులతో తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలను అవమానిస్తే కలగర్భంలో కలసిపోవాల్సిందే..!

టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి లత సుబ్రమణ్యం రెడ్డి

రామచంద్రాపురం, జూన్ 7 ప్రభాతవార్త:



మహిళలను అవమానించిన వారు ఎంతటి వారైన కాలగర్భంలో కలసిపోవడం ఖాయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బాదూరు లత సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధాని అని కొనియాడారు. రాజధానికి భూములు త్యాగం చేసిన రైతులను గౌరవించాలని సూచించారు. వైఎస్ఆర్‌సిపిలో కొంత మంది నాయకులు అమరావతిపై ఉద్దేశపూర్వకంగా చేస్తున్న వ్యాఖ్యలు వారి దిగజారుడుతనానికి పరాకాష్ట అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని గౌరవించలేని దుర్మార్గుడికి మహిళల త్యాగాల గొప్పతనం ఎలా తెలుస్తుందని దుయ్యబట్టారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరిపాలు చేసినా, ఆఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన హెచ్చరికను గుర్తు చేశారు.

# పలు అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల మంజూరు



గూడూరు, జూన్ 7 ప్రభాతవార్త : నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు 3 కోట్ల 71 లక్ష 40 వేల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడు తూ ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన పథకం కింద నియోజకవర్గంలోని పంచాయతీలలో వాటర్ ప్లాంట్, అంగన్వాడీ స్కూల్ల నందు టాయిలెట్స్, సిసి డ్రైన్స్ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు 3కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధుల ద్వారా నియోజకవర్గంలో రూరల్ వాటర్ సప్లై కింద పలు పంచాయతీలలో బోర్లు వేయుటకు 42లక్షల 40వేల రూపాయలు మంజూరు చేశారు. గూడూరు పట్టణం పరిధిలో ఉన్న కోర్ట్ నందు సిబ్బందికి, దివ్యంగులకు టాయిలెట్స్ నిర్మాణం కొరకు 23 లక్షలు మరియు భవనం నందున్న వాష్ రూమ్ మరమ్మత్తులు మరియు వాటర్ సప్లై మరమ్మత్తులు కొరకు 8లక్షల రూపాయలు మంజూరు చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కొరకు 3 కోట్ల 71 లక్షల 40 వేల రూపాయలు మంజూరు చేసిన ప్రధాన మంత్రి మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌కీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

కోట, జూన్ 7 ప్రభాతవార్త : త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని కోటలోని జామియా మసీదు ఇమామ్ మతగురువు అన్నారు. బక్రీద్ పండుగను పురస్క రించుకొని శనివారం కోటలోని జామియా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదర భావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నామని చెప్పారు. అదేవిధంగా భాగ స్వామ్యం, దానధర్మాలు, గౌరవం, అవసరమైన వారికి సహాయం చేయడం బక్రీదు పండుగ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శ్రీప్రతిభా కళాశాల విద్యార్థుల ప్రతిభ



సూళ్లూరుపేట, జూన్ 7 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని ప్రతిభా కళాశాల విద్యార్థులు ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఇంప్రూ మెంట్ పరీక్షల ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. శనివారం విడుదలైన ఫలితాల్లో ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపులో కె.రామకృష్ణారెడ్డి 463, ఎన్.సాయి 461, దీక్షిత 460 మార్కులతో కళాశాలలో మొదటి మూడు స్థానాలను కైవశం చేసుకున్నారు. బైపిసిలో లిఖిత ప్రియ 415, మహ్మద్ హనీఫ్ 389, జె.శిల్ప 382 మార్కులు సాధించారు. ఎంఇసి గ్రూపులో కె.అక్షయ 310, సిఇసి గ్రూపులో ఎం.కీర్తి 343 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన తమ విద్యార్థులు విక్రమ్, శ్రీప్రతిభ కళాశాల విద్యార్థులను కరస్పాండెంట్ జలదంకి విజయబాబురెడ్డి, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఇక చెందోడు పాఠశాల...హైస్కూల్‌గా అప్‌గ్రేడ్

కోట, జూన్ 7 ప్రభాతవార్త: మండలం చెందోడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల హైస్కూలు స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం పట్ల చెందోడు గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా చెందోడు (విద్యానగర్)లో 15 సంవత్సరాల క్రితం ఉన్న ఎన్‌బికెఆర్ మోడల్ హైస్కూలును తీసేయడంతో ఈ ప్రాంత విద్యార్థులు చిట్టమూరు మండలంలోని మెట్టు గ్రామంలోని హైస్కూలుకు, ఇటు చిట్టేడు జిల్లా పరిషత్ హైస్కూలుకు, అటు కోటలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూలుకు వెళ్లేవారు. దీంతో దూరప్రాంతాలకు తమ బిడ్డలను పంపలేక ఎంతోమంది విద్యార్థులు మధ్యలోనే చదువులను ఆపేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాలలను హైస్కూలుగా అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో చెందోడు యూపీ స్కూలును కూడా అప్‌గ్రేడ్ చేసింది. ఇది ఇక్కడి విద్యార్థులకు ఎంతో ఊరటనిచ్చింది. కూటమి ప్రభుత్వానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నారు. అయితే ఇక్కడ ఉన్న స్కూలులో ఐదు గదులు మాత్రమే ఉండగా, తరగతులు పది వరకు ఉండటంతో అదనంగా గదులు నిర్మించాల్సి ఉంది.

## పేద విద్యార్థులకు సాయం చేయడమే లక్ష్యం

వెంకటగిరి రూరల్, జూన్ 7 ప్రభాతవార్త: పేద విద్యార్థులకు సాయం చేయడమే లక్ష్యంగా స్వామి వివేకానంద యువ సైన్యం పని చేస్తుందని వ్యవస్థాపకులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేజే ప్రకృతి కుమార్ అన్నారు. శనివారం వెంకటగిరి మండలంలోని కుర్జగుంట పంచాయతీ మన్నేగుంట గ్రామ శివారులో ఏర్పాటు చేసిన శ్రీ విష్ణు దుర్గ పరమేశ్వరి అమ్మవారి గోశాల ప్రాంగణంలో శ్రమజీవుల కుటుంబాల్లో విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణి చేశారు.

## 24న ఏపి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

వెంకటగిరి, జూన్ 7 ప్రభాతవార్త : 2025-26 విద్యా సంవత్సరానికి వెంకటగిరి లోని ఏపీ మోడల్ స్కూలులో 7, 8, 9వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 24 తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డి. తులసి జ్యోతి తెలిపారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ పాఠశాలలో 7,8,9వ తరగతుల్లో ఈ విద్యా సంవత్సరంలోని ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి ఈ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫలితాలను ఈ నెల 25న ప్రకటిస్తామని, 26న అడ్మిషన్స్ స్వీకరిస్తామని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు పాఠశాల పనివేళల్లో సంప్రదించాలని తులసి జ్యోతి తెలిపారు.

## రైతులు అధునాతన పద్ధతులు పాటించాలి



బాలాయపల్లి, జూన్ 7 ప్రభాతవార్త : ఖరీఫ్ పంట సాగులో రైతులు మధునాతన పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ బి.విజయ్‌శ్రీ తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం శాస్త్రవేత్త డా.బి. విజయశ్రీ ఆధ్వర్యంలో మండలంలోని కోటంబేడు గ్రామ పంచాయతి పరిధిలోని గ్రామాలలో రైతుల కొరకు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్ర మాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఖరీఫ్ పంటలకు సంబంధించిన నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలను, ప్రకృతి వ్యవసాయ పద్దతులు, సమతుల ఎరువులు వాడకం, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడకం, సాగు ఖర్చు తగ్గించి సుస్థిర ఆదాయాన్ని పొందటం జరుగుతుందని తెలిపారు. పలు అంశాలను వివరించి రైతులకు కరపత్రాలు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యయసాయ, ఉద్యాన అదికారులుతో కలిసి రైతులతో పరస్పర ముఖాముఖి ప్రత్యక్ష పరస్పర చర్చా కార్యక్రమాలను, సదస్సులను నిర్వహించారు. కోటంబేడు వ్యవసాయ అసిస్టెంట్ సిహెచ్ వినోద్ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే 15 స్కూల్స్‌కి స్పోర్ట్స్ కిట్స్ మంజూరు



గూడూరు, జూన్ 7 ప్రభాతవార్త: ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారంతో చిల్లకూరు, గూడూరు, చెన్నూరు, వాకాడులో ఉన్నటువంటి 15 స్కూల్స్‌కి ఎంఈఓ రవూఫ్ చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్స్ అందజేసారు. అనంతరం వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం లో క్రీడాకారుల కోరిక మేరకు స్టేడియంలో నూతన గ్యాలరీ, ఓపెన్ జిమ్, ప్రహరీ గోడలకు పెయింటింగ్ వేసి స్టేడియంని అభివృద్ధి చేయడం జరిగిందని అందుకు క్రీడాకారులందరూ కూడా ఎమ్మెల్యేని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, సుమన్ రెడ్డి, శర్మ, వెంకటేశ్వర్లు, లవకుమార్, రవూఫ్, పీడీలు కోటేశ్వరయ్య, శ్రీనివాసులు, పి. వెంకటరమణ, చంద్ర, చిన్న, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తారక్‌నాథ్ 23వ వర్ధంతి



గూడూరు, జూన్ 7 ప్రభాతవార్త: ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ అభ్యున్నతికి కృషి చేసిన తారక్‌నాథ్ 23వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు డివిజన్ నందు ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ తరపున 100పైన ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. అనంతరం తారక్‌నాథ్ సేవలను స్మరించు కుంటూ వారి ఆశయాలను, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎజిఎస్ విరూపాక్షరాజు, రిజినల్ సెక్రటరీ వినయ్ కుమార్, డిప్యూటి జనరల్ సెక్రెటరీ కెవిఎస్ఎన్ మూర్తి, ఛీఫ్ మేనేజర్ బాబు రావ్, మేనేజర్ రామచంద్రయ్య, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిభా అవార్డుకు ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థులు



గూడూరు, జూన్ 7 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పతిష్టాత్మకంగా పవేశపెట్టినటువంటి ప్రతిభా అవార్డులకు గూడూరు శ్రీ చైతన్య స్కూల్ నుంచి ఆరు మంది విద్యార్థులు వెంకట పుష్పక్ చౌదరి 596 మార్కులు, ఏ. జోషిత 595 మార్కులు, డి. హేమంత్ సాయి 593 మార్కులు, బి. అనిత 591 మార్కులు, ఎస్‌కె అబ్దుల్ మన్నన్ 591 మార్కులు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కోట శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సభలో పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యసంస్థలు గూడూరు నందు ప్రతి సంవత్సరము అన్ని రంగాలలో గత నాలుగేళ్లుగా ప్రథమ స్థానంలో నిలవడం గూడూరుకే గర్వకారణంగా ఉందని, గూడూరు శ్రీ చైతన్య పాఠశాల నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ప్రతిభా అవార్డులకు ఎంపిక కావడం అత్యంత ఆనందదాయకంగా ఉందని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్లు శ్రీహరిబాబు, హరి, బ్రహ్మ యాదవ్, గాంధీ, ప్రైమరీ ఇంచార్జ్ చందనపుమరీ, ఇంచార్జ్ కిరణ్మయి, తదితరులు పాల్గొన్నరు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



దొరవారి సత్రం, జూన్ 7 ప్రభాతవార్త: దొరవారిసత్రం మండల పరిధిలోని ఉచ్చూరు గ్రామానికి చెందిన చిత్తూరు మునీంద్ర (25) ఈ నెల 3న తడ కండ్రిగ సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి వృద్దులు అయినా తల్లిదండ్రులు వీరితో పాటు మతిస్థిమితం కలిగివున్న ఇద్దరు చెల్లెల్లు కూడా ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సుళ్ళురుపేట ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారు శనివారం మృతుడి. అయన మునీద్ర ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## హరి స్కూల్ విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు



ఓజిలి, జూన్ 7 ప్రభాతవార్త: పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డులకు ఓజిలి మండలం కురుగొండలోని హరి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన హరి ఇంగ్లీష్ మీడియం పదో తరగతి విద్యార్థులు వై.సుదీప్తీ, ఎన్.సత్కీర్త్, కె.పూర్ణ చంద్, ఏ.శ్రీవర చైతన్య, పి.పద్మిని అత్యధిక మార్కులు సాధించి, ప్రతిభా అవార్డులకు ఎంపికైనట్లు చెప్పారు. తమ విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపిక కావడంపై కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ రేణుక విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# గూడూరు డివిజన్

## సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు మాన్యువల్‌గా చేయాలి



గూడూరు, జూన్ 7 ప్రభాతవార్త: ఉపాధ్యాయు లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు మాన్యువల్‌గా చేయాలని వెబ్ కౌన్సిలింగ్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వెబ్ ఆప్షన్ల ద్వారా బదిలీలను నిలుపుదల చేయాలని నినాదాలు చేశారు ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ గత నెలలో ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖ అధికారులతో జరిగిన చర్చల్లో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేస్తామని హామీ ఇచ్చిందని అయితే నిన్నటి రోజున వెబ్ ఆప్షన్ల తీసుకోవాలని మెసేజ్లు పంపించారని తెలిపారు దీన్ని ఉపాధ్యాయ సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సోమవారం అన్ని జిల్లా కేంద్రాలలో డీఈఓ కార్యాలయాల ముట్టడిని నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో జనసేన పార్టీని బలోపేతం చేస్తాం



గూడూరు, జూన్ 7 ప్రభాతవార్త: గ్రామస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి జనసైనికుడు సైనికుల్లా పనిచేయాలని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. గూడూరు మండలం కాండ్ర గ్రామంలో జనసేన నాయకులు నవీన్ రాజు ఆధ్వర్యంలో శనివారం జనసేన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తీగల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి కష్ట సమయాల్లో పార్టీకి తోడు ఉంటూ పవన్ కళ్యాణ్ వెన్నంటి నడచిన జనసైనికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జగదీష్, దిలీప్, కిరణ్, మోహన్, కృష్ణ, చరణ్ , హరీష్, దుష్యంత్, జస్వంత్, నరేంద్ర, సాయి, పవన్, దామోదర్, మల్లికార్జున, మస్తాన్, సుభాన, అఖిల్ , బాలు, రోహిత్, సంతోష్, నాగార్జున, మనోజ్, మధు, నరేంద్ర, ప్రసన్నకుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంట్‌లో నాలుగో స్థానం

తిరుపతి విద్య, జూన్ 7 ప్రభాతవార్త : శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలలో తిరుపతి జిల్లా రాష్ట్ర స్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించిందని ఆర్ఐఓ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్ఐఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల్లో జిల్లావ్యాప్తంగా మొదటి సంవత్సరం సప్లమెంటరీ జనరల్ కోర్సులలో 7985 మంది పరీక్షలు హాజరు కాగా 51 తో 4067 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సుల్లో 301 మంది పరీక్షలు హాజరు కాగా 53 తో 160 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్సుల్లో 4708 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 71 తో 3360 మంది, ఒకేషనల్ కోర్సుల్లో 244 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 75 తో 183 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరంలో అన్ని కోర్సులలో కలిపి 13238 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 59 శాతంతో 7770 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో రాష్ట్రవ్యాప్తంగా తిరుపతి జిల్లా నాలుగో స్థానం సాధించిందని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ఆయన అభినందించారు.

## శ్రీవారి సేవలో

### తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



తిరుమల, జూన్ 7పభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తజనసంద్రం

### -చాంతాండంత క్యూలైన్లు



తిరుమల, జూన్ 7 ప్రభాతవార్తప్రతినిధి: వేసవి సెలవులు ముగింపుకు చేరుకొంటుండటం, వారం రోజుల్లో విద్యాసంస్థలు, కళాశాలలు తెరచుకోనున్న సమయంలో వారాంతం కూడా కలసి రావడంతో తిరుమల భక్తజనసంద్రంగా మారింది. కొండపై చాంతాండంత క్యూలు వెలిశాయి. 20గంటలు సమయం వెంకన్న దర్శనానికి నిరీక్షణ పడుతుంది.

## సిద్ది వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు రెండు లక్షలు విరాళం

కాణిపాకం, జూన్ 7 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవు తున్న శ్రీసిద్ది వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు ఇద్దరు భక్తులు శనివారం రెండు లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు విజయవాడకు చెందిన మల్లిఖార్జున, చిత్తూరు కొంగారెడ్డిపల్లెకు చెందిన చంద్రన్ అనే భక్తులు ఈపథకానికి ఒక లక్ష రూపాయల వంతున వేర్వేరుగా విరాళంగా అందజేశారు. ఈమొత్తాన్ని దాతలు కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తపై కత్తితో దాడి!

గుడిపల్లి, జూన్ 7 ప్రభాతవార్త: మండలంలోని హనుమనిపల్లి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు మణికంఠపై గ్రామానికి చెందిన ఓ వైకాపా కార్యకర్త పాండుక్రిష్ణ కత్తితో దాడిచేసిన సంఘటన చోటుచేసుకుంది. బాదితుడి కథనం మేరకు వివరాలిలా..మణికంఠకు పూర్వికులనుండి సంక్రమించిన 70సెంట్ల భూమిని అదే గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త పాండుక్రిష్ణ కుటుంబీకులు గత ప్రభుత్వహయాంలో ఆన్లైన్‌లో తమ పేరిట చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మణికంఠ తన భూమిని చూపించాలని కోరుతూ తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రెండురోజుల క్రితం పాండుక్రిష్ణ మణికంఠకు ఫోన్‌చేసి బెదిరించినట్లు పేర్కొన్నాడు. శనివారం సాయంత్రం మణికంఠ వెళుతుండగా అప్పటికే కాపుగాసిన పాండుక్రిష్ణ అతనిపై ఒక్కసారిగా దాడికి దిగాడు దీంతో మణికంఠకు తీవ్రగాయాలుకాగా గ్రామస్థులు గుర్తించి చికిత్స నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా బక్రీద్ పర్వదినం



కుప్పం, జూన్ 7 ప్రభాతవార్త: అల్లాహ్ పట్ల త్యాగనిరతికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈదుల్ అజాహ్) పండగను శనివారం కుప్పం నియోజక వర్గంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకు న్నారు. కుప్పం, రామకుప్పం, గుడుపల్లె, శాంతిపురం మండలాల్లోని ముస్లింలు ఉదయం నుంచే ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ఈద్ నమాజులు చదివారు. కుప్పం పట్టణం బాబునగర్ ఈద్గాలో ఉదయం 7.30గంటలు, రాజీవ్ కాలనీ ఈద్గాలో ఉదయం 9.30గంటలు, మోడల్ కాలనీలో ఉదయం 10గంటలకు ఈద్ ప్రార్ధనలు నిర్వహించారు. అలాగే నియోజకవర్గంలోని కంగుంది, రాగిమాను మిట్ట, నూలుకుంట, వసనాడు, మహ్మద్‌పురం, గణేష్‌పురం, రాళ్లబూదుగూరు, సోగడబల్ల, ఎంకెపురం, గుడుపల్లె, మిట్టూరు, గుండ్లసాగరం తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. మత గురువులు బక్రీద్ పండగ యొక్క ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**రామకుప్పం :** మండలంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ముద్దనపల్లి, రామకుప్పం, గొరివిమాకులపల్లి, విజలాపురం, సింగసముద్రం, గెర్నిపల్లి, గోవిందపల్లి గ్రామాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులు ఆలింగనాలు చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రేపు బోయకొండలో యోగాంధ్రా : కలెక్టర్

చిత్తూరు, జూన్ 7 ప్రభాతవార్త: చౌడేపల్లి మండలం బోయకొండ దేవస్థానం ఆవరణలో సోమవారం యోగాంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా పర్యాటక శాఖ అధికారి గౌరిని ఆదేశించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం యోగాంధ్రా కార్యక్రమ నిర్వహణపై శనివారం కలెక్టరేట్ నుండి వివిధ శాఖల అధికారులు, ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రా కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ఈ కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రాంతాల్లో యోగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా ఇప్పటికే కాణిపాకం, పులిగుండు ప్రదేశాల్లో యోగాంధ్రా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం చౌడేపల్లి దేవస్థానం ఆవరణలో ఉదయం 7 నుండి 8 గంటల వరకు కార్యక్రమ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులందరు భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు.

## విద్యాశాఖకు ఐక్యవేదిక వార్నింగ్

- నేడు డిఇఓ కార్యాలయం ముట్టడికి పిలుపు - మాన్యువల్‌గా ఎస్జీటీల బదిలీలు
- వెబ్ అప్షన్‌లో అసంబద్ధతలు తొలగింపుకు చర్యలు - నష్టపోయిన టీచర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి న్యాయం - జిల్లా విద్యాశాఖపై ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఫైర్




చిత్తూరు, జూన్ 7 ప్రభాతవార్త: ఉపాధ్యాయ బదిలీల్లో కొంతమంది ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతున్నదని పాఠశాల విద్య కార్యదర్శి ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులకు ఇచ్చిన హామీకి విరుద్ధంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీకి వెబ్ అప్షన్లు పెట్టుకోవాలని చెప్పడం అన్యాయమని జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు జిల్లా విద్యాశాఖకు వార్నింగ్ ఇచ్చారు. ఉపాధ్యాయుల బదిలీల్లో అన్యాయానికి గురైన ఉపాధ్యాయులకు న్యాయం చేయకుంటే ఆదివారం జిల్లా విద్యాశాఖ కార్యాల యం ముట్టడి చేస్తామని జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల బదిలీల్లో జరుగుతున్న అసంబద్ధతలపై శనివారం జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ హెడ్మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్లకు ఇప్పటి వరకు జరిగిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో పలు సాంకేతికపరమైన సమస్యలు ఉత్పన్నం కావడంతో అత్యధిక ఉపాధ్యాయులు నష్టపోయారని ఆరోపించారు. క్లస్టర్ లెవల్ అకడమిక్ టీచర్ ఖాళీలను ముందు ఆన్‌లైన్‌లో చూపించి తరువాత బదిలీ ఉత్తర్వులు జనరేట్ చేయడానికి ముందు సదరు ఖాళీలను తొలగించడంతో అత్యధిక టీచర్లు సుదూర ప్రాంతాలకు బదిలీ కావాల్సి వచ్చిందని, క్లస్టర్ లెవల్ అకడమిక్ టీచర్ కాళీలతో కలిసి ముందుగా ఇచ్చిన ఆప్షన్స్ మేరకు బదిలీ ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అత్యధిక ఉపాధ్యాయులు రిక్వెస్ట్ బదిలీలకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ బదిలీల వెబ్‌సైట్‌లో తప్పనిసరి బదిలీగా చూపడంతో వారు బదిలీలకు అప్షన్స్ ఇచ్చుకోలేకపోయారన్నారు. అలాగే తుది సీనియార్టీ జాబితా విడుదల చేయకుండా, టీచర్ల గ్రీవెన్స్ పరిష్కారం కాకుండానే అప్షన్స్ పెట్టుకోవాలని ఒత్తిడి చేయడంతో అత్యధిక ఉపాధ్యాయులు నష్టపోయారన్నారు. అలాగే అత్యధిక హెడ్మాస్టర్లు, టీచర్లు ఎంపిక చేసుకున్న ఖాళీలను కేటాయించక పోవడంతో తర్వాత సదరు ఖాళీలను పదోన్నతుల్లో చూపడం వల్ల సీనియర్ టీచర్లు నష్టపోయారన్నారు. అలాగే కొన్ని ఖాళీలను సీనియర్ టీచర్లు ముందుగా బదిలీ కోసం ఎంపిక చేసుకున్నప్పటికీ వారికి కేటాయించకుండా జూనియర్లకు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే కొన్న పాఠశాలల్లో ఒక పోస్టు ఖాళీగా వుండగా సదరు ఖాళీ పోస్టును ఇద్దరు టీచర్లకు కేటాయించడం వల్ల కొంత మంది టీచర్లు నష్టపోయారన్నారు. అలాగే ప్రాధాన్యత కేటగిరి ఉపాధ్యాయులు వారి ప్రాధాన్యతను రద్దు చేసుకుని జనరల్ కేటగిరి కింద దరఖాస్తు చేసుకుని అప్షన్స్ ఇవ్వగా సదరు ఎంపిక చేసుకున్న స్థానాలను వారికి కేటాయించకుండా జూనియర్లకు కేటాయించడం జరిగిందని ఆరోపించారు. అలాగే బదిలీ ఉత్తర్వులు 22లో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్న కొన్ని నిర్ణయాల ఫలితంగా కొందరు టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర అపస్ అధ్యక్షులు ఎస్.బాలాజీ, రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ, జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి మణికండన్, జిల్లా పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా వైఎస్ఆర్‌టిఎ అధ్యక్షులు ఎం.గోవిందస్వామి, ప్రధాన కార్యదర్శి జయకాంత్, తిరుపతి జిల్లా ఆపస్ అధ్యక్షులు నాగరాజు, పిఆర్‌టియు వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్రరెడ్డి, జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి ఏకాంబరం, ఎస్టీయు నాయకులు చంద్రన్, నష్టపోయిన ఉపాధ్యాయ బాధితులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి : ఎమ్మెల్యే



వెంకటగిరి, జూన్ 7 ప్రభాతవార్త : రాజధానిలో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే కోరుకొండ రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర రాజధాని పై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అమరావతిలో అధికంగా వున్న బీసీ, ఎస్సీలను అవమానపరిచారన్నారు. ప్రముఖ బౌద్ధ క్షేత్రంపై దాడి చేయించారని తెలిపారు. కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్లించేందుకే దిగజారుడు రాజకీయాలు జగన్ చేస్తున్నట్లు విమర్శించారు. ఆచార్య నాగార్జునుడు ప్రపంచస్థాయి విశ్వ విద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరావతి ప్రముఖ బౌద్ధ క్షేత్రం అమరావతి శాతవాహనుల రాజధాని అమరావతి. బడుగు, బలహీ నవర్గాలు అధికంగా ఉన్న ప్రాంతం అమరావతి నవ్యాంధ్ర ప్రజా రాజధాని అమరావతి అన్నారు. అమరావతిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు జగన్ వెంటనే రాష్ట్ర ప్రజలకు, మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు, ఆధ్యాత్మికవాదుకు వెంటనే క్షమాపణలు చెప్పాల ఆయన డిమాండ్ చేశారు. జగన్‌కి, వైకాపా పార్టీకి 11 సిట్లకే పరిమితము చేసిన ఇంకా మార్పు రాలేదు. తీరు మారలేదు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి కుంభకోణాలపై ప్రజాదృష్టి మళ్లించడకే అమరావతిపై ఈ దుర్మార్గపు, నీచపు దాడి చేయించారు అని విమర్శించారు. స్వార్థ రాజకీయం కోసం ఇంత నీచానికి దిజారిన జగన్ వైఖరిని ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజా స్వామ్యవాదులు ఖండించాలి. ఈ తీవ్ర నేరపూరి తప్రచారంపై ప్రభుత్వం, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తగు చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి నీచప్రచారాలు జరగకుండా వుండాలంటే ప్రజలందరూ తగు నిరసనలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

## దోష నివారణ పూజలు జరిపించుకున్న సినీ నటి



శ్రీకాళహస్తి, జూన్ 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాల యంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులతో పాటు అతిధులు, సినీనటులు శ్రద్ధగా జరిపించు కుంటున్నారు. శనివారం తమిళ, తెలుగు చలన చిత్రాల్లో నటిస్తున్న నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు. ఆమెకు బిజెపి నాయకుడు చందు రాయల్ సారధ్యంలో స్వాగతం ఏర్పాటు చేసారు. ఆమెకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.